జాతీయ కళా ఉత్సవాలకు విద్యార్థినులు

భోపాల్‌లో వారం రోజుల పాటు ప్రదర్శనలు

న్యూస్‌టుడే, బోధన్

ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకులం పాఠశాల విద్యార్థినులు అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. భోపాల్ నగరంలో జనవరి 1వ తేదీ నుంచి వారం రోజు పాటు జరిగే కళా ఉత్సవాల్లో భాగస్వామ్యం తీసుకుంటున్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించే జానపద గేయాన్ని ఇతివృత్తంగా తీసుకొని ప్రదర్శన ఇవ్వబోతున్నారు. జిల్లా, రాష్ట్ర పోటీలను దాటి విద్యార్థినులు జాతీయ కళా ఉత్సవాలకు అర్హత సాధించారు. కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో వారికి ఉచిత రైలు ప్రయాణం, బస ఏర్పాటు చేశారు.

శ్రేష్ఠ భారత్‌లో భాగంగా..

కేంద్ర సర్కారు మానవ వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు రూపొందిస్తోంది. కిందటేడు 'బేటీ బచావో, బేటీ పడావో' నినాదాన్ని ప్రచారం చేసిన కేంద్రం ఈఏడాది 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'తో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా సర్కారు బడుల విద్యార్థులలో దాగి ఉన్న కళలను వెలికితీస్తోంది. సంగీతం, నృత్యం, విజువల్ ఆర్ట్స్, థియేటర్ నాటికలను ఐచ్ఛికాలుగా ఎంపిక చేసింది. ఈ అంశాలలో ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల నిర్వహణతో గుర్తిస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఒకే జట్టును ఎంపిక చేస్తూ జాతీయ పోటీల్లో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. అక్కడ ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారు. ఆ పోటీలకు ఎడపల్లి గురుకులం బాలికల పాఠశాల పదో తరగతి విద్యార్థినులు సరిత, అపూర్వ, ప్రేమ, సబిత, జ్యోతి, స్నేహ, 9వ తరగతి విద్యార్థినులు అఖిల,



జాతీయ కళ ఉత్సవాలకు వెళ్లిన విద్యార్థినులు

వేదశ్రీ అర్హత పొంది వెళ్లారు. అక్టోబరు నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన కళా ఉత్సవ్‌లో వీరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దేశం నుంచి కేవలం సర్కారు పాఠశాలలకు చెందిన ఐదు వేల మంది విద్యార్థులు భోపాల్‌లో ప్రదర్శనలు ఇస్తున్నారు. వారిలో ఎడపల్లి విద్యార్థినులు ఒక జట్టు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై జానపద గేయాన్ని జాతీయ వేదికపై ఆలపించనున్నారు. గిరిజన మహిళల వేషాధారణతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఇందుకోసం వారు ఉమ్మడి జిల్లాలోని తండాలు తిరిగి అక్కడి మహిళలను కలిసి అవగాహన పెంచుకున్నారు. వారికి ప్రత్యేకమైన రోజులు, ఆ సందర్భాంగా పాడే పాటలను ఆకళింపు చేసుకున్నారు. పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయిని సంధ్య గైడ్ టీచర్‌గా నియమితులయ్యారు. కళా ఉత్సవ్‌లో ప్రదర్శన ఇవ్వబోతున్న విద్యార్థినిల కోసం గిరిజన మహిళలు ధరించే సంప్రదాయ వెండి ఆభరణాలు సేకరించారు. ఒక్కో విద్యార్థినీ కిలోకు మించి వీటిని ధరించేలా 9 కిలోల వెండి ఆభరణాలు సేకరించారు. దుస్తులు సిద్ధం చేయించారు. 7 కేంద్రపాలిత రాష్ట్రాలతో పాటు 29 రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులు ఉత్సవాలలో పాల్గొంటున్నారు. శ్యామల హిల్స్‌లోని కేంద్ర విద్యా సంస్థలో ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేశారు.

జాతీయస్థాయి పోటీలకు రెండోసారి

- సంధ్య, గైడ్ టీచర్



భిన్న కులమతాలు, సంస్కృతి కలిగిన దేశం మనది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలంటే నాకు చాలా ఇష్టం. వాటిని కళా రూపంలో ప్రదర్శిస్తే ప్రత్యేకంగా ఉంటుంది. ఆ ఆసక్తి నన్ను కళా ఉత్సవాలకు గైడ్ టీచర్‌ను చేసింది. కిందటేడు రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించినప్పుడు నా సారథ్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థినుల ప్రదర్శన జాతీయ వేదికపై స్థానం పొందింది. బతుకమ్మ పాటను, జోగినీలను తయారు చేసే పోతురాజుల తీరుపై దిల్లీ బాల్‌భవన్‌లో ప్రదర్శన ఇచ్చాం. అందరూ అబ్బురపోయారు. ఈసారి గిరిజన సంస్కృతిని జానపద గేయం ద్వారా విభిన్నంగా చూపబోతున్నాం. రెండు నెలల కసరత్తుతో విద్యార్థినులకు శిక్షణ ఇచ్చాను.

పోలీసులకు గ్రేడింగ్

(మొదటిపేజీ తరువాయి) విధానం అమలుపై సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ద్వారా ఫిర్యాదు దారుల నుంచి అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో మొదటగా రాజధాని నగరంలో ఈ కేంద్రంను ఏర్పాటు చేశారు. వెస్ట్ జోన్ జిల్లాల పరిధిలోని ఠాణాల్లో అందుతున్న సేవల ప్రక్షాళనకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెస్ట్‌జోన్ జిల్లాలు (నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ)దీని పరిధిలోకి వస్తాయి.

పనిచేయు విధానం ఇలా

▼ ఠాణాల్లో తమ సమస్యల గురించి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారి నుంచి ఫిర్యాదుతో పాటు చరవాణి నంబరును స్టేషన్ హౌస్ అధికారి తప్పనిసరిగా సేకరించాలి. ▼ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఫిర్యాదు దారుని వివరాలతో పాటు చరవాణి నంబరును స్థానిక పోలీసు అధికారి ఫీడ్ బ్యాక్ కేంద్రంకు అందించాలి. ▼ ఠాణాలో నమోదైన ఫిర్యాదు పరిష్కారం కోసం తీసుకున్న చర్యల వివరాలను సైతం స్థానిక పోలీసు అధికారులు ఫీడ్‌బ్యాక్ కేంద్రంకు ఆన్‌లైన్‌లో అందించాలి.

▼ ఠాణాలో ఫిర్యాదు నమోదైన వెంటనే అందించిన చరవాణి నంబరు ఆధారంగా ఫీడ్ బ్యాక్ కేంద్రం సిబ్బంది పోలీసుల సేవల గురించి ఆరా తీసి దానికి అనుగుణంగా గ్రేడులు నిర్ణయిస్తారు.

పనితీరుకు ప్రామాణికం

రాష్ట్ర రాజధానిలో రెండున్నరేళ్ల కిందట సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ఏర్పాటు చేశారు. దాని సూచనలకు అనుగుణంగా పోలీసులకు కౌన్సెలింగ్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో రాష్ట్ర రాజధానిలో పోలీసుల పనితీరులో గణనీయంగా మార్పు వచ్చింది. ఇలా ఈ కేంద్రం అందించే సూచనలు పోలీసుల పనితీరుకు ప్రామాణికంగా మారింది. దీంతో పోలీసులు సైతం ఠాణాలకు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తున్నారు. పనితీరు సరిగ్గా లేని పోలీసులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ప్రతి జిల్లా పోలీసు కార్యాలయంలో శిక్షణ కేంద్రాలను సైతం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం : శ్వేత, ఎస్పీ

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కేంద్రం ఏర్పాటు చేశాం. ఈ కేంద్రం ద్వారా పోలీసుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకొంటాం. నాణ్యమైన సేవలందించేందుకు ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకొంటాం. పోలీసు శాఖతో సంబంధం లేకుండా థర్డ్ పార్టీతో అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నాం. ఈ ఫీడ్ బ్యాక్ కేంద్రం ద్వారా వచ్చిన సూచనలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుని అందుకనుగుణంగా చర్యలు చేపడతాం.

కామారెడ్డి ప్రయాణ ప్రాంగణంలో అగ్నిప్రమాదం

రెండు దుకాణాలు, ఐదు ద్విచక్రవాహనాలు దగ్ధం ● విద్యుదాఘాతమేనని భావిస్తున్న పోలీసులు

కామారెడ్డి, కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు ప్రాంగణంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా, మరో దుకాణం పాక్షికంగా కాలింది. ఐదు ద్విచక్ర వాహనాలు తగులబడిపోయాయి. విద్యుదాఘాతం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి కొత్త బస్టాండు ప్రవేశ ద్వారం పక్కన పలు దుకాణాలు, వాహన స్టాండు ఉంది. బస్టాండులో ప్రయాణికుల రద్దీ, రహదారిపై జన సంచారం ఉంది. అకస్మాత్తుగా ఒక్కసారిగా పండ్ల దుకాణ సముదాయం వైపు నుంచి మంటలు చెలరేగాయి. మొదట ఒక ద్విచక్రవాహనం అంటుకుంది. ఆ మంటలు అర్పే ప్రయత్నం చేసేలోపే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అందడంతో పోలీసు, అగ్నిమాపక యంత్రాంగం చేరుకుంది. స్థానికులు సైతం ఇసుక, అందుబాటులో ఉన్న నీటితో మంటలార్పే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో చరవాణి దుకాణం, ఒక పండ్ల దుకాణం పూర్తిగా కాలిపోయాయి. మరో పండ్ల దుకాణం పాక్షికంగా దగ్ధమైంది. సైకిల్ స్టాండులో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలకు సైతం మంటలు అంటుకున్నాయి. స్టాండులో నాలుగు వాహనాలు, ఆరుబయట నిలిపి ఉంచిన మరో ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు అప్రమత్తమై స్టాండులో నిలిపి ఉన్న వాహనాలను బయటకు తీసుకెళ్లారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అగ్నిమాపక శకటం వచ్చి మంటల్ని అదుపుచేసింది. ఘటన స్థలాన్ని ఎస్పీ శ్వేత పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సీఐ శ్రీధర్‌కుమార్, ఎస్సైలు రవికుమార్, యాదగిరిగౌడ్, సంతోష్ తదితరులు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సకాలంలో సహాయక చర్యలు అందడంతో ప్రమాద తీవ్రత తగ్గింది.



ఘటన వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ శ్వేత

రవాణా శాఖ మంత్రి ఆరా

కామారెడ్డి బస్టాండు ప్రాంగణంలో చోటు చేసుకున్న అగ్నిమాపక ఘటనపై రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ఆరా తీశారు. ఘటన జరిగిన వెంటనే 'ఈటీవీ-తెలంగాణ'లో తాజా సమాచారాన్ని మంత్రి చూశారు. వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎవరికీ ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది



కాలిబూడిదైన చరవాణి దుకాణం

వివాహిత యువతి అనుమానస్పద మృతి

పెళ్లై నెలలు గడవక ముందే దుర్ఘటన

చింతలపూడి : వివాహం జరిగి పట్టుమని ఆరు మాసాలు గడవక ముందే ఆమెకు నూరేళ్లు నిండాయి. ఇంట్లో పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నూతన సంవత్సరం వేల సోమవారం ఈ దుర్ఘటన చింతలపూడి ఘంటావారివీధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... బాణావతు కైలాశ్, ఇతని భార్య వర్ష తెలంగాణా రాష్ట్రం కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామానికి చెందినవారు. కైలాశ్ టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలోని సిండికేట్ బ్యాంకులో క్షేత్రాధికారిగా పనిచేస్తూ చింతలపూడిలో నివాసం ఉంటున్నారు. వర్షతో ఇతనికి 2017 మే 19న వివాహం జరిగింది. ఉదయాన్నే వర్ష(21) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె భర్త చెబుతున్నాడు. భర్త కైలాశ్‌ను విలేకరులు ప్రశ్నించగా తామిద్దరం ప్రేమించి పెళ్లి చేసుకున్నట్లు చెప్పాడు. వర్ష తన మేనమామ కూతురని తెలిపాడు. ఉదయం తాను లేవగానే ఆమె తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిందని, కాసేపటికి తాను బజారుకు వెళ్లానని చెప్పాడు. తాను తిరిగి వచ్చేసరికి తన భార్య పంకాకు ఉరి వేసుకుని ఉందన్నాడు. ఆ వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపాడు. ఎస్సై మాట్లాడుతూ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. వర్ష తల్లిదండ్రులు మార్గమధ్యలో ఉన్నారని వారు వస్తే కాని పూర్తి వివరాలు తెలియవని చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్షకు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

ఎల్లారెడ్డి

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

రామారెడ్డి, న్యూస్‌టుడే: రామారెడ్డి గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆటోకు ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన రాజు నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని రామారెడ్డి నుంచి ఇంటికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు సురక్షితంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

నేడు సిందూర పూజలు

ఇస్సన్నపల్లి (రామారెడ్డి), న్యూస్‌టుడే: మండల కేంద్రంలో కొలువైన కాలభైరవస్వామికి మంగళవారం సిందూర పూజలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరామ్ రవీందర్ తెలిపారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



పోసానిపేట్‌లో మృతి చెందిన మేకలు

విద్యుదాఘాతంతో మేకలు మృతి

పోసానిపేట్ (రామారెడ్డి), న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో రెండు మేకలు మృతి చెందిన సంఘటన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. పోసానిపేట్ గ్రామానికి చెందిన బండారి తిమ్మయ్య రెండు మేకలు మృతి చెందాయి. బాధితుని కథనం ప్రకారం మేకలను మేపడానికి గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. విద్యుత్ తీగలు తెగిపడడంతో మేకలు తీగలకు తగిలి అక్కడికక్కడే రెండు మేకలు మృతి చెందాయి. 15 మేకలకు స్వల్పగాయాలయ్యాయని బాధితుడు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు సంఘటన జరిగినా విద్యుత్తు అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతో 16 వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

సదాశివనగర్ సంక్షిప్త వార్తలు

సదాశివనగర్, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు సోమవారం సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పద్మాజీవాడి, కుప్రియాల్, మర్కల్, కల్వరాల్, ఉత్తునూర్, మల్లుపేట, తిర్మన్‌పల్లి గ్రామాల్లో యువకులు ఆదివారం అర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. నృత్యాలు చేశారు. ఆనందోత్సవాల మధ్య కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అడ్లూర్‌ఎల్లారెడ్డి (సదాశివనగర్) న్యూస్‌టుడే : అడ్లూర్‌ఎల్లారెడ్డిలోని వీరభద్రేశ్వరాలయంలో సోమవారం రుద్రాభిషేక పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సందడి నెలకొంది.

భూంపల్లి (సదాశివనగర్) : భూంపల్లిలోని అంభరేశుడి గుట్ట సమీపంలో గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, ఆలయకమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రతినిధులు బాలకిషన్, రాజశేఖర్, నారాయణరావు పాల్గొన్నారు.

కను 'మరుగు'...

- సమష్టి కృషితో అభివృద్ధి
- ఆదర్శం కన్కల్ గ్రామం

కన్కల్ (తాడ్వాయి), న్యూస్‌టుడే: సామాజిక అవగాహన, నాయకత్వం ఉంటే ఏదైన సాధ్యమని నిరూపించారు తాడ్వాయి మండలంలోని కన్కల్ గ్రామస్థులు. సమష్టి కృషితో వందశాతం మరుగుదొడ్లను నిర్మించి అనుకున్నది సాధించారు. గ్రామీణులు తలుచుకుంటే వందశాతం సాధ్యమని నిరూపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న జాబితాలో కన్కల్ చేరింది. జిల్లాలో పలు గ్రామాలకు ఇది ఆదర్శంగా నిలుస్తోంది.

● **ఒకప్పుడు:** ఆ గ్రామంలో అడుగు పెట్టాలంటే పొలిమేరల్లో ముక్కుమూసుకుని వెళ్లాల్సిందే. ఎటు చూసినా దుర్గంధ వాతావరణం. చీకటి పడిన అనంతరం మరుగు కోసం పరుగులు తీసేవారు. ఎన్నో అవస్థలు, అసౌకర్యాలు, అనుమానాలు, నరకయాతన అంటే ఎలా ఉంటుందో చవిచూశారు.

● **ప్రస్తుతం:** పొలిమేరలు పరిశుభ్రంగా మారిపోయాయి. అవస్థలు పడినవారు దీమాగా జీవిస్తున్నారు. మరుగు నుంచి మెరుగుకు వారి ప్రయాణం ఊరినే బాగు చేసింది. తమ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. ఇప్పుడు మరుగుదొడ్డి ప్రతి కుటుంబంలోనూ ఉంది. వందశాతం నిర్మాణం చేసుకోవడం ద్వారా జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలిచింది.

తాడ్వాయి మండలంలోని కన్కల్ గ్రామంలో నూటికి నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. గ్రామ జనాభా 2011 ప్రకారం 2429 ఓటర్లు ఉన్నారు. వారిలో 608 కుటుంబాలున్నాయి. వారిలో 1236 మంది మహిళలు, 1193 మంది పురుషులున్నారు. గ్రామంలో 50 శాతం మందికి మాత్రమే మరుగుదొడ్లున్నాయి. మిగిలిన 50శాతం పూర్తిచేసి 100శాతం మరుగుదొడ్ల గ్రామంగా మార్చాలని సర్పంచి పుల్లం సాయిరెడ్డి, గ్రామపెద్దలు, ఐకేపీ ప్రతినిధులు, యువకులు కంకణం కట్టుకున్నారు. గ్రామ పంచాయతీ, మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మరుగుదొడ్లను పూర్తిచేయాలని గ్రామస్థులకు చెప్పారు. వందశాతం నిర్మాణాలు పూర్తి చేస్తామని, అందరూ ముందుకు రావడంతో అనుకున్నది సాధించారు. సమష్టి నిర్ణయంతో ముందుకు సాగారు.



కన్కల్‌ను ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటిస్తున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే తదితరులు (దాచిన చిత్రం)

వినూత్న ప్రచారం

గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలపై ఒకరోజు జిల్లా సంయుక్త కలెక్టర్ సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామ స్వరూపంతో గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న గృహాలు, ఆలయాలు, పంటలు, బహిరంగ మరుగుదొడ్డి వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి



- వెంకట్‌రెడ్డి, గ్రామస్థుడు

గ్రామంలో ప్రతీ కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. కన్కల్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉంది. గ్రామంలో ప్రతీ ఒక్కరి సహకారంతో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసుకున్నాం. భవిష్యత్తులో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి ఇలాగే అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

సమష్టి కృషితో



- సర్పంచి సాయిరెడ్డి

గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు సాధించడంపై సంతోషంగా ఉంది. నేను సర్పంచిగా ఎన్నికైన సమయంలోనే గ్రామంలో వందశాతం నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించుకున్నాం. అది గ్రామస్థులందరి సహకారంతో పూర్తిగా విజయవంతమైంది. గ్రామంలో రూ. 73లక్షలతో సీసీ రహదారులు ఏర్పాటు చేయడం జరిగింది. రూ. 30 లక్షలతో గ్రామ పంచాయతీకి నూతన భవనం నిర్మిస్తున్నాం. కన్కల్ గ్రామం ఆదర్శ గ్రామంగా మారుస్తున్నాం.

అన్ని గ్రామాల్లో పూర్తి చేస్తాం



- లక్ష్మి, ఎంపీడీవో, తాడ్వాయి

అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం. ప్రస్తుతం రెండు గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేశాం. మరో ఎనిమిది గ్రామాలు వందశాతం నిర్మాణాల చేరువల్లో ఉన్నారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేస్తాం.

విద్యాభివృద్ధికి పెద్ద పీట..

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఎల్లారెడ్డిలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో రాత్రి బస చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో కలసి నృత్యాలు చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి రాత్రి నిద్రించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్కగంగాధర్, మార్కెట్ కమిటి అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్, రాజు, రఫిక్ తదితరులు ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ముందుండాలి

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేషుగ్గా ఉన్నాయని.. వాటిని మరింతగా మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యేకు స్థానిక డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్.ఐలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో ఆయన మాట్లాడారు. పోలీసు దత్తత గ్రామాలుగా తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సాయిబాబా, అయ్యప్ప ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి మండలాల పోలీసులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

ఘనంగా జలాభిషేక పూజలు

ఉప్పల్‌వాయి(రామారెడ్డి), న్యూస్‌టుడే: రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి గ్రామంలో కొలువైన వనదుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జలాభిషేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ పండితుడు రాజమౌళి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాలలోని నవగ్రహాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని గంగమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో...

ఇస్సన్నపల్లి(రామారెడ్డి): ఇస్సన్నపల్లి, రామారెడ్డిలో కొలువైన కాలభైరవ స్వామిని సోమవారం ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మరణించిన రాజయ్య, ఆశోక్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. రెండు కుటుంబాలకు 10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గంజీ సతీష్, జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, సొసైటీ ఛైర్మన్ దశరథ్‌రెడ్డి, లింగారెడ్డి ఉన్నారు.



తాడ్వాయి శివాలయంలో బారులు తీరిన భక్తులు

శివాలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి: తాడ్వాయి మండల కేంద్రంతోపాటు సంతాయిపేట, ఎర్రపహాడ్ గ్రామాల్లోని శివాలయంలో సోమవారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కొత్త సంవత్సరంతోపాటు సోమవారం సందర్భంగా ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. మహిళలు, చిన్నారులు, భక్తులు వరుసలో నిలబడి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

సామూహికంగా అయ్యప్ప మహాపడి పూజ

సదాశివనగర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ సోమవారం వైభవంగా జరిగింది. పంచామృతాభిషేకాలు నిర్వహించిన తదుపరి మహాపడి వెలిగించారు. ఈ సందర్భంగా మాలధారులు భక్తి పారవశ్యంగా భజనలు చేసి స్వామి వారిని స్తుతించారు. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని రథంపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజు, వీరయ్య, సీతారాం, స్వాములు సురేష్, రవిరెడ్డి, మణికంఠ, రమేశ్ ,సహకార సంఘము అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, వీడీసీ, బీసీ ఐక్య వేదిక, అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలి

సదాశివనగర్: కొత్త సంవత్సరం తొలిరోజున సదాశివనగర్‌లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సామూహికంగా అయ్యప్ప మహాపడి పూజ చేయడం వల్ల మండలంలోని ప్రజలు సఖ సంతోషాలతో ఏడాది వరకు జీవనం కొనసాగే విధంగా స్వామి వారు దీవెనలు అందిస్తారని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. అయ్యప్ప మహాపడి పూజ సందర్భంగా స్వాములను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, ఎంపీపీ విజయ, సీడీసీ ఛైర్మన్ నారెడ్డి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్యాంరావు, మండల ఉపాధ్యక్షుడు రూపేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘము అధ్యక్షుడు మర్కంటి భూమన్న యాదవ్, నాయకులు గడీల భాస్కర్, ఏలేటి భూంరెడ్డి, కమలాకర్‌రావు, బాల్‌రెడ్డి, దేవారెడ్డి, బాపురెడ్డి, జగన్‌రెడ్డి, దాకయ్యల్ల లింగారెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి



తెరాసలో చేరిక

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తెరాస పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డికి చెందిన యువకులు ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.



సర్వమత పూజలు చేస్తున్న అఖిల పక్షం నాయకులు, రైతులు

పోచారం ప్రాజెక్టు వద్ద వందేళ్ల సంబరాలు

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: పోచారం ప్రాజెక్టు వద్ద అఖిల పక్షం నాయకులు శతాధిక ఉత్సవాలను నిర్వహించారు. కాంగ్రెసు పార్టీ నియోజక వర్గ బాధ్యుడు నల్లమడుగు సురేందర్, జిల్లా నాయకులు సుబాష్‌రెడ్డిలు అఖిలపక్షం నాయకులు, రైతులతో కలిసి పూజలు చేశారు. అనంతరం సర్వమత ప్రార్థనలు చేశారు. వంద యేళ్లుగా ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల ప్రజలు, రైతులకు తాగు, సాగునీరు అందిస్తూ, అన్నపూర్ణగా పేరుపొందిందన్నారు. వందేళ్లుగా ప్రజలను సుభిక్షంగా ఉంచుతున్న ప్రాజెక్టు వద్ద రైతులతో కలిసి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రాజెక్టు అతిథిగృహం వద్ద కేక్‌కట్ చేశారు. అనంతరం మండల కేంద్రానికి ర్యాలీగా చేరుకొని బస్టాండు వద్ద కేక్ కట్ చేసి రైతులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెసు సీనియర్ నాయకుడు ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాయకులు సత్యం, తెదేపా నాయకులు జయరాజ్, గయాజోద్దీన్, భాజపా నాయకులు హన్మండ్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు.

ముదిరాజులు ఐకమత్యంగా ఉండాలి

ఎల్లారెడ్డి, ఎల్లారెడ్డి గ్రామీణం: ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు విఠల్ అన్నారు. సోమవారం శివ్వపూర్ గ్రామంలో ముదిరాజ్‌ల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడారు. ముదిరాజ్‌లు చదువులో ముందుండాలని, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణించాలని సూచించారు. వీరంతా ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేందుకు ముదిరాజులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం సైతం వీరికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాల్‌కిషన్, అంజనేయులు, సాయిలు, సత్యనారాయణ పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి

సదాశివనగర్, న్యూస్‌టుడే : రజక ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి పాదయాత్ర ఈనెల 6న పూర్తికానుందని జిల్లా ప్రధాన కార్యదర్శి చాకలి సంగన్న తెలిపారు. పద్మాజీవాడి చౌరస్తాలో సోమవారం ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో జనవరి 7న మధ్యాహ్నం పాదయాత్ర ముగింపు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రజక బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జువ్వాడి సంగయ్య, సంజీవ్, భాస్కర్, రాజు, ఆశన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

లింగంపేట: నల్లమడుగు గ్రామంలో ఇటీవల మృతిచెందిన గోవింద్, రాఘవుల కుటుంబ సభ్యులను సోమవారం ఎల్లారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ బాధ్యుడు నల్లమడుగు సురేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తండాకు చెందిన గోవింద్ ఇటీవల ద్విచక్రవాహనంపై నుంచి పడి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాఘవులు మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఖాదీర్, నరహరి, నయిం, జొన్నల రాజు, తదితరులు ఉన్నారు.

దుస్తుల అందజేత

లింగంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో 29న సెటాఫ్ బాక్స్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటనలో సర్వం కోల్పోయిన బాధితుడు పెద్ది సాయిలు కుటుంబ సభ్యులకు సోమవారం శిల్పి భీంరావు దుస్తులు, బియ్యం, నిత్యావసర సరకులను అందజేశారు. ఈ సందర్భంగా భీంరావు మాట్లాడుతూ.. ఇల్లు కాలిపోయి ఆపదలో ఉన్న వాళ్లకు తన వంతు సహాయం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట లింగంపల్లి సర్పంచి సురేందర్‌గౌడ్, తెరాస నాయకులు ఎల్లమయ్య, ముదాం సాయిలు, ఆకుల సంగయ్య, పోకల సాయిరాం తదితరులు ఉన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్



నాగిరెడ్డిపేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకిస్తున్న తెరాస నాయకులు



సదాశివనగర్‌లో



ఎల్లారెడ్డిలో

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం 24 గంటల సాగు విద్యుత్తు సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడయ్యారని మండల తెరాస పార్టీ అధ్యక్షుడు రాచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం కేసీఆర్ చిత్ర పటానికి పాలతో అభిషేకించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 50 యేళ్ల పాలనలో రైతుల బతుకులను అర్థం చేసుకున్న పార్టీ తెరాస ఒక్కటేనన్నారు. రైతులు జీవితకాలం కేసీఆర్‌కు రుణపడి ఉంటారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తెరాస నాయకులు సిద్ధయ్య, ప్రభుగౌడ్, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంజీవులు, నారాగౌడ్, సుదాకర్, షాయిద్, కిరణ్, గోపాల్‌గౌడ్, గోపాల్, షాబోద్దిన్, ఆంజనేయులు, నారాయణ, తదితరులు ఉన్నారు.

సదాశివనగర్, న్యూస్‌టుడే : వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్తు ఇచ్చినందుకు సీఎం చిత్రపటానికి సోమవారం సదాశివనగర్ మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేతి వృత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఉమ్మడి జిల్లా గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు మర్కంటి భూమన్న అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్‌రావు, మండల తెరాస అధ్యక్షుడు గడీల భాస్కర్, సర్పంచిలు లింగారెడ్డి, సురేష్, ఉపసర్పంచిలు సామల రవీందర్‌రెడ్డి, సాయాగౌడ్, నాయకులు పోలీస్‌బాల్‌రెడ్డి, కోతి దేవారెడ్డి, బంజ శివకుమార్, కమలాకర్‌రావు, రాములు , నందివాడ రవీందర్‌రెడ్డి , సదాశివరెడ్డి, ఇర్షాద్, సదాక్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీలో రైతులు, నాయకులు పూలతో అభిషేకం నిర్వహించారు. రైతులకు 7 గంటల విద్యుత్తు అందించేందుకు గత ప్రభుత్వాలు ఇబ్బందులు పడ్డాయని.. విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు పొలాల వద్దనే ఉండాల్సి వచ్చేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడంతో రైతుల కష్టాలు తొలగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్కగంగాధర్, విద్యాసాగర్, కృష్ణారెడ్డి, అరవింద్, స్థానిక నాయకులు, రైతులు ఉన్నారు.

తాడ్వాయి: తెరాస పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాటిస్తే నూటికి నూరుశాతం అమలు పరుస్తూ బంగారు తెలంగాణకు బాటలు వేస్తారని తెరాస మండల అధ్యక్షులు పుల్గం సాయిరెడ్డి అన్నారు. జనవరి ఒకటి నుంచి రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పి అమలు చేయడం గొప్పవిషయం అన్నారు. ఈసందర్భంగా మండల తెరాస నాయకులు, పలువురు రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్యాంరావు, మండల రైతు సమన్వయసమితి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, నర్సరెడ్డి, గోపాల్‌రావు, రాంరెడ్డి, బాలకిషన్‌రావు, బల్వంత్‌రావులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

లింగంపేట్: స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల తెరాస పార్టీ అధ్యక్షుడు ఎల్లమయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు మోహిద్, లక్ష్మారెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఖాసీం, షానూర్, ఫారుక్, సాయాగౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస నూతన కార్యవర్గం

బ్రాహ్మణపల్లి, (తాడ్వాయి), న్యూస్‌టుడే: తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం బాలవికాస నీటి శుద్ధీకరణ కేంద్రం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంస్థ ప్రతినిధిలు తెలిపారు. దీనిని బాలవికాస సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బాలవికాస నీటి శుద్ధీకరణ కేంద్రం అధ్యక్షులు పైడాకుల ధర్మపురి, కార్యదర్శి సంతోష్, కోశాధికారి ముస్కు మోహన్‌రెడ్డి, సభ్యులుగా నారాయణ, రాజు, శ్రీహరి, గులాం తదితరులను ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్థులు, బాలవికాస సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



నీటి శుద్ధియంత్రాన్ని ప్రారంభిస్తున్న శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి

నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

లింగంపేట, న్యూస్‌టుడే: పోల్కంపేట గ్రామంలో సోమవారం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అందరూ కలిసి అభివృద్ధి పర్చుకోవాలని, గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగు నీరును అందించాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ఈ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిలో ఎలాంటి రాజకీయలు, కుల మతబేధాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మంజూల ఏల్లేషం, ఎంపీటీసీ సభ్యురాలు అలివేణి నరేష్, గ్రామస్థులు కాశ సిద్దయ్య, రామానుజచారి ఉన్నారు.

గాంధారి సమాచారం

గాంధారి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయంతో పాటు, సంగమేశ్వర, మహాదేవుని, బుగ్గ రామేశ్వర ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. నూతన సంవత్సరం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం అభిషేకం, అర్చనతో పాటు రాత్రి భజన కార్యక్రమం జరిగింది. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

కరక్‌వాడి (గాంధారి), న్యూస్‌టుడే : కరక్‌వాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం 3కి.మీ దూరం నడిచి రావాల్సివస్తోందని వారు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గాంధారి, న్యూస్‌టుడే : మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు రాకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకొని నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి బిల్లులు చెల్లించాలని వారు కోరుతున్నారు.

గాంధారి: మండల కేంద్రంలో రెవెన్యూ దస్త్రాల సర్వే ప్రక్రియ సోమవారం కూడా కొనసాగింది. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది గ్రామాల వారీగా నూతన పహాణీల తయారీ ప్రక్రియ కొనసాగింది. దీంతో పాటు ఆన్‌లైన్ ప్రక్రియ కూడా కొనసాగుతున్నట్లు తహసీల్దారు లక్ష్మణ్ పేర్కొన్నారు.

ఆదర్శం...

సదాశివనగర్: సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు గంగవ్వ తన గుడిసె వద్ద మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. నిరుపేద కుటుంబమైనా మరుగుదొడ్డి నిర్మించుకొని గ్రామంలోని మిగతావారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

– న్యూస్‌టుడే, సదాశివనగర్.



కుప్రియాల్‌లో నిరుపేద కుటుంబం నిర్మించిన మరుగుదొడ్డి

In the Court of the Hon'ble Jr. civil Judge at Yellareddy
O.S. No. 17 of 2014

Between :
K. Rajavva W/o. Balaiah, age, 45 Yrs., Occ. Agriculture R/o. Gandhari (Vg.) & (M) Gandari, Dist. Kamareddy.
... Plaintiff
U/s.
Pujari Narsimulu & 2 Others
...Defendants

To
Pujari Anjaiah S/o. Late Pujari Narsimulu, aged 38 Yrs. Occ. Agriculture, R/o. Mathusangam (Vg.) of Gandhari (M), Dist. Kamareddy (D6)

Whereas above named Plaintiff filed a above suit for perpectual In Junction against you and you have been avoiding to receive summons sent to you, the Court ordered publication notice the above case finally posted for your appearance on 18-01-2018, at 10-30 AM at Jr. Civil Judge Court, Yellareddy for your appearance. You are required to appear either personally or through pleader on the said date and give answer to the suit failing which the Court will set Exparte against you and determine the suit in your absence.

Sd/- **Jr. Civil Judge**
Yellareddy
/ By order /
Sd/- **R. Hanmanth Rao**
Advocate for Plaintiff

IN THE COURT OF THE Jr.CIVIL JUDGE AT YELLAREDDY
O.s No 16 of 2014

Between (D6)
Dammanagalli Boopalli) S/o. Balaiah 61 yrs Occ: Agriculture R/o. Gandari (VG) (M), Gandari,Dist: Kamareddy - Placistiory
V/s
I- Pujari Narsimulu & 2 others -Defendent

To
Pujari Anjaiah S/o. late Pujari Narsimulu aged 40 yrs Occ Agriculture R/o. Mathasangam (vg) & Gandari (M), Dist: kamareddy. -(D6)

where as above named plaitiff filed a above Suit for perpectol in Junction agaist you and you heve been avoidning to receive summans sent to you, the court ordered Publication notice that above case finally posted for your apperance on 18-1-2018 at 10-30 am at Jr. Civil Judge Court -Yellareddy for your appearance. You are required to appear either personally or through pleader on the said date and give answer to the suit failing which the court will set Exparte against you and determine the suit in your absesnce.

Sd/- Jr Civil Judge
Yellareddy.
By order
Sd/- R.Hanumantharao, BA.LL.B.,
Advocate for Plantiff
Yellareddy.

బాన్సువాడ

నేడు తెలంగాణ సాంస్కృతిక సంబరాలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక సంబరాలు బాన్సువాడలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు ఆసక్తి గల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిథిగా విచ్చేస్తునట్లు తెలియజేశారు.

నేడు మంత్రి పర్యటన

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దేశాయిపేట్, చిన్నరాంపూర్, పోచారం, తాడ్కోల్ గ్రామాల్లో మంగళవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెరాస మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ తెలిపారు. దేశాయిపేట్‌లో మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లాల ప్రారంభోత్సవం, రాంపూర్‌తండాల గ్రంథాలయం, పోచారంతండాలో పాలీహౌజ్‌కు శంకుస్థాపన, తాడ్కోల్‌లో డ్వాక్రా సంఘ భవనం ప్రారంభం, సీసీ రోడ్లకు శంకుస్థాపన ఉంటాయన్నారు.

కొత్త ఆహార పట్టిక అమలు


కస్తూర్బా పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థినులు

బీర్కూర్, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కొత్త ఆహార పట్టిక అమలు చేపట్టారు. సోమవారం బీర్కూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొత్త ఆహార పట్టికను ప్రారంభించి విద్యార్థినులకు భోజనం పెట్టామని పాఠశాల ప్రత్యేకాధికారిణి గీత తెలిపారు. ప్రతి నెలలో 1,3,5వ ఆదివారాల్లో మధ్యాహ్నం, 2,4 బుధవారాల్లో రాత్రి పూట చికెన్‌తో భోజనం, నెలలో 2,4వ ఆదివారాల్లో మధ్యాహ్నం మేక మాంసం, వారంలో ఆరు రోజులు బుధవారం మినహా అరటి పండు లేదా సీజనల్ పండ్లను విద్యార్థినులకు అందిస్తామన్నారు.

చివరి ఆయకట్టుకు సాగు నీరందిస్తాం


కిష్టాపూర్‌లో పెద్ద చెరువును పరిశీలిస్తున్న తహసీల్దారు

బీర్కూర్, న్యూస్‌టుడే: నిజాంసాగర్ ద్వారా విడుదలయ్యే నీటితో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తహసీల్దారు కిష్ట్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని బీర్కూర్, కిష్టాపూర్, చించోల్లి గ్రామాల్లోని చెరువులు, నిజాంసాగర్ ఉప కాల్వలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ..యాసంగిలో పంటసాగు చేసుకునే చివరి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. 25, 26, 27 నిజాంసాగర్ ఉప కాల్వల ద్వారా చెరువుల్లోకి నీరు నింపుతున్నామన్నారు.

బాన్సువాడలో సినిమా సందడి

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అమృతం టీవీ సీరియల్ హాస్యనటుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీముఖి హీరోయిన్‌గా నిర్మిస్తున్న గుడ్ అగ్లీ బ్యాడ్ సినిమా బాన్సువాడ శివారులో సోమవారం చిత్రీకరించారు. హీరోయిన్ శ్రీముఖి పల్లెవెలుగు బస్సు దిగి రిక్షా కోసం ఎదురుచూస్తున్న సన్నివేశాన్ని దర్శకుడు చిత్రీకంచారు. షూటింగ్ జరుగుతున్న విషయం తెలుసుకున్న స్థానికులు చిత్రీకరణను చూడడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హీరోయిన్ను చూడడానికి స్థానికులు ఆరాట పడ్డారు. సెల్ఫీలు దిగడానికి ప్రయత్నించారు. షూటింగ్‌ను రహస్యంగా చిత్రీకరించాలనుకున్న యూనిట్ బృందానికి స్థానికులు రాకతో ఇబ్బందులు ఎదురయ్యాయి.



కొయ్యగుట్ట వద్ద బస్సు దిగి రిక్షా పిలుస్తున్న హీరోయిన్ శ్రీముఖి

పల్లెల్లో విద్యార్థినుల సేవలు

ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన

బాన్సువాడ గ్రామీణం, న్యూస్‌టుడే: కా కోసం కాదు.. మీ కోసం.. ఇది జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) నినాదం. సేవలోని పరమార్థాన్ని విద్యార్థి దశలోనే గ్రహిస్తే దేశంపై గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెరుగుతుంది. గత వారం రోజులుగా మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. బాన్సువాడ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారం రోజుల పాటు గ్రామంలో ఉంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. ఉచిత నిర్బంధ విద్య, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం, మరుగుదొడ్లపై సర్వే, ఎయిడ్స్ నిర్మూలన, మొక్కల పెంపకం, మూఢ నమ్మకాలు, బాలిక విద్య, జనాభా నియంత్రణ, నీటి వినియోగం, పారిశుద్ధ్యం, అక్షరాస్యత, పచ్చదనం పరిశుభ్రత తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు.


శ్రమదానం చేస్తున్న వలంటీర్లు


ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మూఢ నమ్మకాలపై..

సరోజ, సీఈసీ



మూఢ నమ్మకాలపై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్థులకు అవగాహన కల్పించాం. ఎయిడ్స్ నిర్మూలన, మూఢ నమ్మకాలు, పారిశుద్ధ్యం తదితర వాటిపై ర్యాలీలు తీసి ప్రచారం కల్పించాం. పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాం.

స్వచ్ఛ భారత్..

సుజాత, ఎంపీసీ



వారం రోజుల పాటు గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పాఠశాల, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, హనుమాన్ ఆలయంతో గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించాం. గ్రామస్థులు ఆప్యాయత మరువలేనిది.

గ్రామస్థుల స్పందన బాగుంది..

స్రవంతి, బైపీసీ



మేం వారం రోజుల్లో పల్లె ప్రజల జీవనం గురించి చాలానే తెలుసుకున్నాం. సేవా దృక్పథం ఉంటే ఎవరికైనా సహకారం అందుతుందని గ్రామస్థులు నిరూపించారు. సర్వేలతో గ్రామస్థుల్లో చైతన్యం నింపే ప్రయత్నం చేశాం. భవిష్యతులో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటా.

వీధులన్నీ శుభ్రం..

మహేశ్వరి, హెచ్ఈసీ



గ్రామంలో వీధులను శుభ్రం చేస్తుంటే గ్రామస్థుల్లో ఒకరకమైన ఆనందం కనిపించింది. మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేశాం. కొద్ది రోజుల్లోనే గ్రామీణ జీవన విధానంపై అవగాహన కలిగింది. ఎక్కడ సేవ చేయాల్సి వస్తే అక్కడికి వెళ్లి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటా.

కొత్త సంవత్సర వేడుకలు


బాన్సువాడలో అభిషేకం చేస్తున్న గురుస్వాములు

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బీర్కూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యువకులు నృత్యాలు చేస్తు కేరింతలు కొడుతూ ఆనందంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. బీర్కూర్ కస్తూర్బా గాంధీ, బీసీ గురుకుల పాఠశాల, బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

తెలంగాణ తిరుమలకు పోటెత్తిన భక్తులు

బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి వేలాది మంది భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే భక్తులు భారీగా తరలివచ్చి వరుసలో నిలబడి శ్రీవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి అర్చనలు, అభిషేక ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో అంత శుభం జరగాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీర్కూర్, తిమ్మాపూర్ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నెమ్లి, దుర్కి, రాములగుట్ట తండా(నస్రుల్లాబాద్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నస్రుల్లాబాద్ మండలంలోని ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. నెమ్లి సాయిబాబా ఆలయం, దుర్కి సోమలింగేశ్వరాలయం, రాములగుట్ట తండాలోని రామాలయం, మైలారంలోని రాజరాజేశ్వరాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఈ ఏడాది అంతా తమకు మంచే జరగాలని కోరుకుంటూ.. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులను తీర్చుకున్నారు.


నెమ్లి సాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


బీర్కూర్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజలు చేసేందుకు బారులు తీరిన భక్తులు


తిమ్మాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

బాన్సువాడ

బిచ్కుంద సీఐగా నాగం రవీందర్

బిచ్కుంద, న్యూస్‌టుడే: బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగం రవీందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నిజామాబాద్ జిల్లా వన్‌టౌన్ సీఐగా పనిచేసి ఇక్కడికి వచ్చారు. బిచ్కుంద సీఐ సర్దార్‌సింగ్ కామారెడ్డి డీసీఆర్‌బీకి బదిలీ అయ్యారు. శాంతిభద్రతలు పరిరక్షించడానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

నేడు తెలంగాణ సాంస్కృతిక సంబరాలు

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక సంబరాలు బాన్సువాడలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు ఆసక్తి గల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిధిగా విచ్చేస్తున్నట్లు తెలియజేశారు.



ధర్నా చేస్తున్న బాధితులు, గ్రామస్థులు

శిశువు మృతిపై గ్రామస్థుల ఆందోళన

● వైద్య సిబ్బందిపై ఆగ్రహం

● విచారణ జరుపుతామన్న ఎస్‌పీహెచ్‌వో

మోస్రా, వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: పండంటి బిడ్డకు జన్మనిస్తానని అనుకున్న తల్లికి కడుపుశోకం మిగిలింది. గర్భంలోనే శిశువు మృతి చెందడంతో కన్నీరు పర్యంతమయ్యింది. దీంతో ఆగ్రహించిన బాధితులు, గ్రామస్థులు ఆందోళన చేశారు. మండలంలోని మోస్రా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి బాధితులు, గ్రామస్థులు సోమవారం తరలివెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. వైద్య సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సకాలంలో సరైన వైద్యం అందక శిశువు మృతి చెందిందని మండిపడ్డారు. వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. వైద్యుడు ఎప్పుడూ ఆరోగ్య కేంద్రంలో ఉండకపోవడంతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారి షంషుద్దీన్ సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బాధితులు, గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేకల నరేష్ భార్య మేకల పద్మ శనివారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా.. ఉదయం పది గంటలకు ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎం పర్యవేక్షణలో గర్భిణికి చికిత్స చేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గర్భిణి పరిస్థితి గమనించి నిజామాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో పంపించారు. అక్కడి వైద్యులు గర్భంలోనే శిశువు హృదయ స్పందన గురించి స్కానింగ్‌లు నిర్వహించారు. అనంతరం ప్రసవం చేశారు. మృతి చెందిన మగ శిశువు జన్మించింది. దీంతో గర్భిణి కుటుంబ సభ్యులు మృతి చెందిన శిశువును గ్రామానికి అదే రోజు తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఇక్కడి వైద్య పర్యవేక్షణ లోపంతోనే శిశువు మృతి చెందిందని, నాలుగు గంటల పాటు కేంద్రంలో ఉంచుకుని ఎలాంటి మెరుగైన వైద్యం అందించలేదని మండిపడ్డారు. సంఘటన స్థలానికి ఎస్‌పీహెచ్‌వో విద్య చేరుకుని బాధితులతో మాట్లాడారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే సమయంలో వచ్చిన స్టాఫ్ నర్సుపై పలువురు మహిళలు ఆగ్రహించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, బాధితులకు ప్రభుత్వం నుంచి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేంద్రంలో వైద్య సిబ్బందిని తొలగించి కొత్త సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.

బీర్కూర్ కబుర్లు

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారి దిలీప్‌కుమార్ తెలిపారు.

బీర్కూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు కిషోర్ చెప్పారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధి పనులపై క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భరత్‌కుమార్ పేర్కొన్నారు.

బీర్కూర్: మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం ఆశా నోడల్ మండల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆశా నోడల్ మండలాధికారిణి కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ పెరిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు రైతులు, తెరాస నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. నిరంతరాయంగా 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా నిర్ణయం రైతు తీసుకొని తాను రైతుల పక్షపాతినని మరోసారి చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సాయిలు యాదవ్, సర్పంచి సాయిలు, ఎంపీటీసీ సభ్యుడు కంది మల్లేష్, తెరాస మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మైశాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హన్మాజీపేట్(బాన్సువాడ గ్రామీణం): రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు రైతు మండల సమన్వయకర్త సంగ్రాం నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో విద్యుత్తు కోతలతో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, ప్రస్తుతం ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎక్కువ శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయకర్త సుభాష్, రైతులు సుధాకర్‌రెడ్డి, సాయిరాం, సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి మండలంలోని తెరాస నాయకులు, రైతులు సోమవారం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ సభ్యుడు శంకర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శంకర్‌పటేల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, తెరాస మండలాధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, సర్పంచి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: సీఎం కేసీఆర్ కృషితో దశాబ్దాల కరెంటు కష్టాలకు చరమగీతం పలికినట్లయ్యిందని మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెరాస నేతలు మాట్లాడారు. అన్నదాతకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తెరాస మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, విండో ఛైర్మన్ పత్తిరాము, మండల యూత్ తెరాస అధ్యక్షుడు లాల్ మహ్మద్, ఉపసర్పంచి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



రుద్రూరులో...



కేసీఆర్, మంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, తెరాస నాయకులు



హన్మాజీపేట్‌లో..



కోటగిరిలో...

నాటి ఆనవాళ్లకు ఆదరణ కరవు

ని'వేదన'

బీర్కూర్, న్యూస్‌టుడే: నవాబుల కాలంలో నిర్మించిన బురుజులు నేటికి చెక్కు చెదరకుండా చరిత్రకు ఆనవాళ్లుగా మారాయి. చూసేవారిని అబ్బురపరిచే విధంగా బురుజులు ఉన్నాయి. బీర్కూర్ మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్, బైరాపూర్, తదితర గ్రామాల్లో ఇప్పటికి అందరిని అబ్బుర పరుస్తున్నాయి. అప్పట్లో ఈ ప్రాంతాన్ని పాలించే రాజులు తమ సంస్థానాలపై ఇతర రాజులు, నవాబులు దండెత్తకుండా కదలికలను ముందుగానే పసిగట్టేందుకు ఈ బురుజుల నిర్మాణం చేపట్టారని చరిత్రకారులు చెబుతున్నారు. బాగా ఎత్తుగా నిర్మించిన ఈ బురుజులపై లోపలికి వెళ్లకుండా పైకి ఎక్కడానికి వీలుగా నిర్మించిన మెట్లు సైతం కూడా చెక్కు చెదరకుండా ఉన్నాయి. గ్రామాల్లో రాత్రుల వేళల్లో దొంగలు రాకుండా సైనికులు బురుజులపై గస్తీని నిర్వహించేవారని పెద్దలు పేర్కొంటున్నారు. ఎంతో చరిత్ర కలిగి ప్రాధాన్యం ఉన్న బురుజులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉంది. కొన్ని చోట్ల బురుజులు వర్షానికి తడిసి బురుజుల పైనుంచి రాళ్లు కింద పడటంతో ప్రజలు భయాందోళనకు గురైతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. పర్యాటక శాఖ అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న బురుజులను పరిరక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బైరాపూర్‌లో బురుజ పైనుంచి పడుతున్న రాళ్లు



కిష్టాపూర్‌లో కూలిన బురుజు

ఘనంగా పడిపూజ

బాన్సువాడ, న్యూస్‌టుడే: బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. తేనె, పంచామృతం, నెయ్యి, పాలు, పెరుగు తదితర వస్తువులతో అభిషేకాలను అర్చకులు సోనిశర్మ చేయించారు. ఈ సందర్భంగా భజన, అన్నదానం చేశారు. ఇందులో జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ అధ్యక్షుడు పోచారం శంభురెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్ల సురేష్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మాసాని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయంలో అయ్యప్ప దీక్షాధారులు సోమవారం పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమోగింది. భజనలు, భక్తిపాటలతో దీక్షాధారులు ఆలయంలో భక్తి పారవశ్యాన్ని నింపారు. అనంతరం గురుస్వాములు ఇరుముడులు వేశారు.



ఇరుముడులతో అయ్యప్ప దీక్షాధారులు